యర్రావారిపాళెం మోడల్ స్కూల్ విద్యార్థులు

అంపశయ్యపై 'ఆరోగ్యశ్రీ'

జిల్లాలో రూ. 201 కోట్ల బకాయిలు / వైద్యం నిలిపేసిన 'నెట్‌వర్క్' ఆస్పత్రులు

ప్రజాశక్తి- తిరుపతి

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 57 ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రులు ఉన్నాయి. కొత్తగా ఏర్పడిన తిరుపతి జిల్లాలో 34 ఆసుపత్రుల్లో రోగులు ఉచితంగా వైద్య సేవలను పొందుతున్నారు. అయితే ఈ ఆస్పత్రులకు రూ.200 కోట్ల మేర బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. చివరిసారిగా గత ఏడాది జూన్‌లో ప్రభుత్వం ఆరోగ్యశ్రీ బిల్లులు చెల్లించింది. అప్పటికే మూడు నెలల నుంచి పెండింగ్‌లో వున్న సుమారు రూ.60 కోట్లు క్లియర్ చేసింది. ఆ తరువాత నుంచి ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. ఈ విషయమై పలు దఫాలు నెట్‌వర్క్ పరిధిలోని ఆస్పత్రుల ప్రతినిధులు ...ప్రభుత్వ పెద్దలను కలిసి తమ గోడును వెళ్లబోసుకున్నారు. ఇదిగో..అదిగో అంటున్నారే తప్ప...బిల్లులు మాత్రం క్లియర్ చేయడం లేదని ఆస్పత్రులు యాజమాన్యాలు వాపోతుండటం గమనార్హం.

నెలల తరబడీ పెండింగే !

ఆరోగ్యశ్రీ బిల్లులు సాధారణంగా రెండు, మూడు నెలలు పెండింగ్‌లో ఉంటాయి. అయితే, గతంలో ఎన్నడూ లేని విధంగా ఇప్పుడు తొమ్మిది నెలల నుంచి ప్రభుత్వం బిల్లులు పెండింగ్‌లో పెట్టడంతో ఆస్పత్రుల యాజమాన్యాలు గగ్గోలు పెడుతున్నాయి. ఆస్పత్రులు నిర్వహణ, సిబ్బందికి జీతాల చెల్లింపు కష్టమవుతోందని పేర్కొంటున్నాయి. జిల్లాలోని నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ, ఈహెచ్‌ఎస్ (ఎంప్లాయ్ హెల్త్ స్కీమ్) కింద రోజుకు సుమారు 1200 మంది వైద్య సేవలు పొందుతున్నటు తెలుస్తోంది. ఆరోగ్యశ్రీతోపాటు ఉద్యోగులకు సంబంధించిన బకాయిలనూ ప్రభుత్వం చెల్లించడం లేదు. ఒక్కో ఆస్పత్రికి నెలకు కనిష్ఠంగా రూ.5 లక్షల నుంచి రూ.2 కోట్ల వరకు బిల్లు చెల్లించాల్సి ఉంటుంది. అయితే, ప్రభుత్వం తొమ్మిది నెలల నుంచి పెండింగ్‌లో పెట్టడం వల్ల కనిష్ఠంగా ఒక్కో ఆస్పత్రికి రూ.కోటి నుంచి రూ.20 కోట్ల వరకు రావలసి ఉందని రెడ్డి అండ్ రెడ్డి కాలనీలోని ఓ ప్రముఖ ఆసుపత్రి యాజమాన్యం పేర్కొంది. ఆస్పత్రులకు భారీగా బకాయిలు పేరుకుపోవడంతో నిరుపేద రోగులకు వైద్య సేవలు అందడంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అనేక ప్రైవేటు, కార్పొరేట్ ఆస్పత్రులు రోగులకు ఆరోగ్యశ్రీ పథకం కింద సేవలు అందించేందుకు ఆసక్తి చూపించడం లేదు. కొన్ని ఆస్పత్రులు సాంకేతిక ఇబ్బందులు ఉన్నాయని, మరికొన్ని ప్రస్తుతం వైద్యులు అందుబాటులో లేరని, ఇంకొన్ని బెడ్లు ఖాళీ లేవని చెప్పి వెనక్కి పంపించేస్తున్నాయి. దీంతో రోగులు అప్పు చేసి వైద్యం పొందాల్సిన పరిస్థితి ఏర్పడుతుండటం గమనార్హం.

ప్రభుత్వం ఆర్భాటంగా గొప్పలు పోయే ఆరోగ్యశ్రీ పథకం అంపశయ్యపై పడింది. తొమ్మిది నెలలుగా ఉమ్మడి జిల్లాలోని నెట్‌వర్క్ ఆసుపత్రులకు ప్రభుత్వం చెల్లింపులు చేయలేదు. ఇలా ఇప్పటికి దాదాపు రూ. 201 కోట్ల బకాయిలు పెండింగ్‌లో ఉంది. దీంతో నెట్‌వర్క్ ఆసుపత్రుల యాజమాన్యాలు ప్రభుత్వాన్ని ప్రశ్నించలేక..వైద్యం లేదు పొమ్మనలేక కుంటిసాకులతో రోగులను వెనక్కు పంపుతున్నారు. దీంతో రోగులకు సరైన వైద్యం అందని పరిస్థితి నెలకొంది.

అతి త్వరలో నిధులు విడుదల అవుతాయి:

డాక్టర్ రాజశేఖర్, వైఎస్సార్ ఆరోగ్యశ్రీ జిల్లా కో ఆర్డినేటర్

జిల్లాకు సంబంధించిన రూ 201 కోట్ల పెండింగ్ బకాయిల్ని త్వరలోనే క్లియర్ చేస్తున్నాం. దీనిపై ఉన్నతాధికారులు దస్త్రం సిద్ధం చేసి ముఖ్యమంత్రి ఆమోదానికి పంపినట్లు మాకు సమాచారముంది. అయితే డిసెంబర్ వరకు జిల్లాలో బకాయిలేమీ లేవు . ముందున్న వాటిని క్లియర్ చేసేశాం. ఈ నాలుగు నెలలకు సంబంధించి మాత్రమే బకాయిలు ఉన్నాయి. వీటినీ అతి త్వరలో చెల్లింపులు చేస్తాం. దీనివల్ల రోగులెవరికీ ఎటువంటి ఇబ్బందులూ లేవు. ఒకవేళ ఉన్నట్లు మా దృష్టికి వస్తే వెంటనే చర్యలు తీసుకుంటాం.

నేడు 'తొండమాన్ చక్రవర్తి' మార్గం ప్రారంభం

తిరుపతి టౌన్ : రేణిగుంట రోడ్డులోని అంకుర ఆస్పత్రి పక్కనున్న రోడ్డును రూ.8 కోట్లతో నిర్మించామని, రెండు రోడ్లను ఆదివారం ఉదయం కంచి కామకోటి పీఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతి స్వామి, తిరుపతి ఎంఎల్ఎ భూమన కరుణాకర్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభిస్తామని మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత తెలిపారు. నగరం అభివద్ధి చెందాలంటే సరైన రహదారులు వుండాలనే లక్ష్యంతో చేపట్టిన మాస్టర్ ప్లాన్ రోడ్లు ప్రజలకు అందుబాటులోకి వస్తూ ఉపయోగకరంగా మారుతున్నాయని తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి అన్నారు. నగరంలో చేపట్టిన మాస్టర్ ప్లాన్ రోడ్లను శనివారం పరిశీలించారు.

పదో తరగతి విద్యార్థుల మార్కులు బాగున్నా...

రాష్ట్రంలో 8వ స్థానం

జిల్లాలో బాలికలదే హవా

తిరుపతి ప్రథమం, తడ చివరిది..

ప్రజాశక్తి-తిరుపతి సిటి

పదో తరగతి పబ్లిక్ పరీక్షా ఫలితాల్లో 75.70 శాతం ఉత్తీర్ణతతో తిరుపతి జిల్లా రాష్ట్రంలో 8వ స్థానంలో నిలిచింది. ఎప్పటిలానే టెన్త్ ఫలితాల్లోనూ అత్యధిక మంది ఉత్తీర్ణతతో బాలికలు పైచేయి సాధించారు. తిరుపతి జిల్లా వ్యాప్తంగా 26,388 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైతే 75.70శాతంతో 19,976 మంది ఉత్తీర్ణత సాధించారని డిఈవో శేఖర్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 13,859 మంది బాలురు పరీక్షలకు హాజరవగా 73.16 శాతంతో 10,139 మంది, 12,529 మంది బాలికలు పరీక్షకు హాజరైతే 78.51 శాతంతో 9837 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. అందులో ప్రథమశ్రేణిలో 15,557 మంది విద్యార్థులు, ద్వితీయ శ్రేణిలో 3038 మంది, తృతీయశ్రేణిలో 1381 మంది ఉత్తీర్ణత సాధించారు. జిల్లాలోని 34 మండలాల్లో 87.56 శాతం ఉత్తీర్ణతతో తిరుపతి అర్బన్ ప్రథమస్థానం, 51.72 శాతం ఉత్తీర్ణతతో తడ మండలం జిల్లాలో చివరిస్థానంలో నిలిచిందన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల్లో తొండమనాడు జెడ్‌పి హైస్కూల్ విద్యార్థిని చెవిరెడ్డి ధరువితరెడ్డి 589 మార్కులతో ప్రథమస్థానంలో నిలిచిందన్నారు. 2వ స్థానం చంద్రగిరి ప్రభుత్వ బాయ్స్ హైస్కూల్ విద్యార్థి వనజివాకు యోగేశ్వర్ 586, నారాయణవనం బాయ్స్ జడ్‌పి హైస్కూల్ విద్యార్థి ఎస్.షణ్ముగనందన్ 586, 3వస్థానం చిన్నమాంబట్టు జడ్‌పిపి హైస్కూల్ విద్యార్థి కోళ్లి జనని 585, 4వ స్థానం చంద్రగిరి బాయ్స్ ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థి బుక్కే గణేష్ నాయక్, శ్రీకాళహస్తి జడ్‌పి గర్ల్స్ హైస్కూల్ విద్యార్థి మనుబోలు బేబీశ్రీ, మేరువ పావని 584, 5వ స్తానం కరేపాకం జడ్‌పి హైస్కూల్ విద్యార్థి మాచర్ల భరత్‌కుమార్ 583, 6వ స్థానం శ్రీకాళహస్తి జడ్‌పి గర్ల్స్ హైస్కూల్ విద్యార్థిని బొమ్మన పూజిత 582, 7వ స్థానం వెంకటగిరి ఎపి మోడల్ స్కూల్ విద్యార్థిని సజ్జ పోతులూరు 580, 8వ స్థానం వెంకటగిరి జడ్‌పి హైస్కూల్ బాయ్స్ అరవ జాషవా, చెన్నూరు జడ్‌పిపి గర్ల్స్ హైస్కూల్ విద్యార్థిన సలపాక్షి నవ్యశ్రీ 579, 9వ స్థానం తలవైపాడు పెల్లకూరు జడ్‌పిపి హైస్కూల్ విద్యార్థి కిలారి స్వప్న, తిరుపతి ఎస్‌కెఆర్ఎస్ హైస్కూల్ విద్యార్థి పెన్నలురు ముని ప్రశాంత్, పాలమంగళం జడ్‌పి హైస్కూల్ విద్యార్థి చెడులురు జ్యోష్న 578, 10వ స్తానం శ్రీకాళహస్తి జడ్‌పి బాయ్స్ హైస్కూల్ విద్యార్థి తొట్టంబేడు కావ్య, నారాయణవనం బాయ్స్ జడ్‌పి హైస్కూల్ విద్యార్థి ఎస్ఎన్.మోనిక 577 మార్కులతో మొదటి పది స్థానాలు కైవసం చేసుకున్నారన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ అధీనంలోని పాఠశాలకు చెందిన విద్యార్థులు 15,886 మంది పరీక్షలకు దరఖాస్తు చేసుకుంటే 64.31 శాతంతో 10216 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 185 మంది పరీక్షలకు గైర్హాజరయ్యారు. ప్రయివేట్ పాఠశాలకు నుంచి 10502 మంది పరీక్షలకు దరఖాస్తు చేసుకుంటే 92.93 శాతంతో 9760 మంది ఉత్తీర్ణత సాధించారు. 20 మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరయ్యారు.



చెవిరెడ్డి ధరువితరెడ్డి 589 (జిల్లా ఫస్టు)

స్కూల్స్ యాజమాన్యం వారీగా వివరాలు...

ఏపిపి మోడల్ స్కూల్394 మంది పరీక్షలకు హాజరైతే 75.38 శాతంతో 297 మంది, ఏపిఆర్ఈసి స్కూల్ నుంచి 157 మందికిగాను 91.72 శాతంతో 144 మంది, ఏపిఎస్‌డబ్ల్యుఆర్ఎస్ స్కూల్స్ నుంచి 839 మందికి గాను 82.60 శాతంతో 693 మంది, ఏపిటిడబ్ల్యుఆర్ స్కూల్స్ నుంచి456 మందికి గాను 65.13 శాతం ఉత్తీర్ణతతో 297 మంది, కెజిబివి స్కూల్స్ నుంచి 164 మందికి గాను 64.63 శాతం ఉత్తీర్ణతతో 106 మంది ఉత్తీర్ణత సాధించారు.ఎంజెపిఏపి బిసి ఆర్ స్కూల్స్ నుంచి 392 మందికి గాను 84.69 శాతంతో 332 మంది, ఎంపిపి, జడ్‌పి స్కూల్స్ నుంచి 10885 మందికి గాను 62.04 శాతంతో 6753 మంది, మున్సిపల్ స్కూల్స్ నుంచి 993 మందికి గాను 58.51 శాతంతో 581 మంది, ప్రయివేట్ ఎయిడెడ్ నుంచి 783 మందికి గాను 72.92 శాతంతో 571 మంది, ప్రయివేట్ అన్‌ఎయిడెడ్ నుంచి 10502 మందికి గాను 92.93 శాతంతో 9760 మంది, స్టేట్ గవర్నమెంట్ స్కూల్స్ నుంచి 823 మందికి గాను 53.71 శాతంతో 442 మంది ఉత్తీర్ణత సాధించారు. మొత్తం 26388 మందికి గాను 75.70శాతంతో 19976 మంది ఉత్తీర్ణత సాధించగా, 24.30శాతంతో 6412 మంది ఫెయిల్ అయ్యారు.

తిరుపతి రెడ్‌చెర్రీస్ విద్యార్థులు

గూడూరు ఆదిశంకరా..

మండల నూతన కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న వి.నాగరాజు

వెంకటగిరి సిఐటియు మండల నూతన కమిటీ

అధ్యక్ష కార్యదర్శులుగా మంజుల, చెంగయ్య

ప్రజాశక్తి - వెంకటగిరి

వెంకటగిరి సిఐటియు మండల నూతన కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఎ.మంజుల, వడ్డిపల్లి చెంగయ్య ఎన్నికయ్యారు. కోశాధికారిగా కె.మస్తానయ్య, ఉపాధ్యక్షులుగా ఉదయ్‌భాస్కర్, సుబ్బరాయుడు, సహాయ కార్యదర్శిగా ఐలా భాస్కర్, చంద్రసీమ, బాష, సుబ్రమణ్యం, ప్రసాద్, పెంచలయ్య, సుబ్బయ్య, మణి ఎన్నికయ్యారు. వెంకటగిరి మండల కమిటి సమావేశం ఉదయభాస్కర్ అధ్యక్షతన కాజీపేట సిఐటియు కార్యాలయంలో శనివారం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వందవాసి నాగరాజు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పర్మినెంట్ ఉద్యోగాల పోస్టులను భర్తీ చేయక, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ పేరుతో దోపిడీ చేస్తున్నాయని మండిపడ్డారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు కనీస వేతనాలివ్వడం లేదని, స్కీం వర్కర్లను పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించి పెన్షన్, రిటైర్మెంట్ బెనిఫిట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నానాటికీ ప్రభుత్వాలు శాశ్వత ఉద్యోగాల సంఖ్య తగ్గిస్తుంటే, ప్రైవేట్ యాజమాన్యాలు పని గంటలు పెంచి దోపిడీ చేస్తున్నాయన్నారు. లేబర్ అధికారులు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు.

ఫిజిక్స్‌వాలాచే

రూ.160 కోట్ల స్కాలర్‌షిప్

ప్రజాశక్తి-తిరుపతి సిటి

వచ్చే విద్యాసంవత్సరంలో నాణ్యమైన ఆఫ్‌లైన్ విద్యకు అర్హులైన విద్యార్థులకు రూ.160 కోట్ల విలువైన స్కాలర్‌షిప్‌లను అందించాలని ఫిజిక్స్ వాలా నిర్ణయించిందని ప్రముఖ ఎడ్‌టెక్ ప్లాట్‌ఫారమ్ ఫిజిక్స్ వాలా సిఈవో అలఖ్‌పాండే తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత విద్యా సంవత్సరంలో ప్రతిభావంతులైన విద్యార్థులకు ఇప్పటికే రూ.100 కోట్లకు పైగా ప్రోత్సాహకాలను అందించామన్నారు. ఫిజిక్స్ వాలా తన స్కాలర్‌షిప్ అడ్మిషన్ టెస్ట్‌ను 8వ తరగతి నుంచి 12వ తరగతి వరకు ప్రతిభావంతులైన జేఈఈ/నీట్ అభ్యర్థులకు, విద్యాపీఠ్ కేంద్రాలలో అనుభవజ్ఞులైన అధ్యాపకుల నుంచి అత్యుత్తమ- నాణ్యత కలిగిన కోచింగ్, మార్గదర్శకత్వం పొందేందుకు 90శాతం వరకు స్కాలర్‌షిప్‌లను దక్కించుకునే అవకాశాన్ని కల్పిస్తోందన్నారు. నాణ్యమైన ఆఫ్‌లైన్ విద్యను సరసమైనదిగా, ప్రతి విద్యార్థికి అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో, ఫిజిక్స్ వాలా రానున్న విద్యా సంవత్సరంలో రూ.160 కోట్ల విలువైన స్కాలర్‌షిప్‌లను అందించాలని నిర్ణయించి ఒదన్నారు. మే 14 వరకు నిత్యం ఆన్‌లైన్‌లో, మే 7, 14 తేదీల్లో ఆఫ్‌లైన్‌లో ఈ టెస్ట్ నిర్వహిస్తామని వెల్లడించారు. విద్యార్థులు ఫిజిక్స్ వాలా యాప్ లేదా వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో పరీక్ష రాయవచ్చు లేదా సమీపంలోని విద్యాపీఠ్ సెంటర్‌లో ఆఫ్‌లైన్‌లో పరీక్షకు హాజరుకావచ్చని సూచించారు.

'నాడు-నేడు' నాణ్యతకు నిత్యం తనిఖీలు : కలెక్టర్

తిరుపతి టౌన్ : 'నాడు-నేడు' కార్యక్రమంలో భాగంగా నిర్మితమవుతున్న పాఠశాల భవనాలు, ఇతర మౌలిక సదుపాయాల ఏర్పాటు వేగవంతం చేసి పాఠశాలల పున్నప్రారంభం నాటికి పూర్తి చేయాలని, నాణ్యత ప్రమాణాల కమిటీలు నిత్యం తనిఖీ చేయాలని కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి ఆదేశించారు. శనివారం పాకాల మండలం ఓబులశెట్టివారిపల్లిలో నిర్మితమవుతున్న ఉన్నత పాఠశాల భవనాలను పరిశీలించారు. మౌలిక సదుపాయాల కల్పన ఏర్పాటు పూర్తి కావాలని విద్యాశాఖాధికారి వి.శేఖర్, సంబంధిత అధికారులను, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీని ఆదేశించారు. అనంతరం తిరుపతిలోని శ్రీ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన జగనన్న విద్యాకానుక మండల స్టాక్ పాయింట్‌లో విద్యార్థులకు పంపిణీ కోసం ఉంచిన యూనిఫామ్, పుస్తకాలు సామాగ్రిని తనిఖీ చేశారు. డిఎల్డిఓ సుశీల దేవి, ప్లానింగ్ కోఆర్డినేటర్ ఎస్ ఎస్ ఏ రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

9న ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి-తిరుపతి టౌన్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ ఆధ్వర్యంలో తిరుపతి లోని ప్రముఖ కంపెనీ అయిన ప్రాగ్ రూరల్ ఐటి బిజినెస్ సొల్యూషన్స్ నందు కంప్యూటర్ టైపింగ్ లో నైపుణ్యం కలిగిన యువతీ యువకులకు ప్రాసెస్ అసోసియేట్స్, టీమ్ లీడర్ ఉద్యోగాల కొరకు 9తేది మంగళవారం ఉదయం 9 గంటల నుంచి ఇంటర్వ్యూలు జరగనున్నాయి. ఇంటర్వ్యూలు జరుగు స్థలం: ప్రాగ్ రూరల్ ఐటి బిజినెస్ సొల్యూషన్స్, 1ఫ్లోరు, సురభిగార్డెన్స్, అవిలాలసర్కిల్, తిరుపతి. డిప్లొమా/ఏదైనా డిగ్రీలో ఉత్తీర్ణత సాధించి, కంప్యూటర్ టైపింగ్ లో నైపుణ్యం కలిగిన వారు అర్హులు. జీతం 11వేల నుంచి 15వేల వరకు ఉంటుంది. ఇంటర్వ్యూలకు హాజరయ్యే యువతీ యువకులు తమ రెస్యూమ్ (బయో డేటా ఫామ్)తో పాటు ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకొని రావలెను. సంప్రదించవలసిన మొబైల్ నెంబర్౦9191775082 79.

నేటి నుంచి ఉచిత శిక్షణ

ప్రజాశక్తి-తిరుపతి సిటి

తిరుపతి జిల్లా జిమ్నాస్టిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 7 నుంచి 30వ తేది వరకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా జిమ్నాస్టిక్ అసోసియేషన్, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు వై.ప్రవీణ్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ యువతలో దాగి ఉన్న ప్రతిభను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఉచిత శిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు. తిరుపతి శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరిగే ఉచిత శిక్షణను ఆసక్తిగల యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని, వివరాలకు 8374559557 ఫోన్ నెంబరును సంప్రదించాలని కోరారు.

నేడే ' మేడే ' సాంస్కృతికోత్సవ సభ

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం):

ఆదివారం మేడే సాంస్కృతికోత్సవ బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వేమన విజ్ఞాన కేంద్రం కార్యదర్శి మల్లారపు నాగార్జున తెలిపారు. ఈ బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ చైర్మన్ అండ్ మేనేజింగ్ ట్రస్ట్ రమేష్ నాథ్ లింగుట్ల, డాక్టర్ మునుస్వామి(స్విమ్స్), తిరుపతి బాలోత్సవం గౌరవ అధ్యక్షులు టెంకాయల దామోదరం, టిటిడి డివైఈవో ఏ.ఆనందరాజు, ఎల్ఐసి యూనియన్ నాయకులు వై.కష్ణకుమార్ పాల్గొంటారన్నారు. విజేతలకు మొమెంటోలతో పాటు ప్రశంసా పత్రాలను అందజేస్తామని, బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమం సందర్భంగా సాయంత్రం నాలుగు గంటల నుండి సాంస్కృతిక ప్రదర్శనలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా నడ్డి నారాయణ వ్యవహరిస్తారన్నారు.

కనీస వేతనం రూ.20వేలివ్వాలి : చింతామోహన్

తిరుపతి (మంగళం) : ధార్మిక సంస్థలు కార్మికులకు ఇస్తున్న వేతనం చాలా దారుణమని, సమాజానికి ఎంతో అవసరమైన జర్నలిస్టులకు, కార్మికులకు కనీస వేతనం రూ.20వేలివ్వాలని కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ చింతామోహన్ అన్నారు. శనివారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ధార్మిక సంస్థగా పేరుగాంచిన తిరుమల తిరుపతి దేవస్థానంలో భక్తుల మలమూత్రాలను శుభ్రం చేసే పారిశుధ్య కార్మికులకు ఇస్తున్న వేతనాలు చాలా దారుణంగా ఉన్నాయన్నారు. కలం కార్మికులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రాష్ట్రవ్యాప్తంగా స్పెషల్ ఎకనామిక్‌జోన్‌లలో పనిచేసే కార్మికులు చాలీచాలని వేతనాలతో బతుకు ఈడుస్తున్నారన్నారు. కనీస వేతనం 20వేలివ్వాలని త్వరలోనే కాంగ్రెస్ ఆధ్వర్యంలో సత్యాగ్రహ దీక్ష చేయనున్నట్లు చెప్పారు. భారత్‌లో పత్రికా స్వేచ్ఛ 170వ స్థానానికి చేరడమే ఇందుకు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవి, యార్లపల్లి గోపి, పూతలపట్టు ప్రభాకర్, తేజవతి పాల్గొన్నారు.

టిటిడిలో 'విభజించు... పాలించు' ..!

ప్రజాదృష్టి

ప్రజాశక్తి-తిరుపతి సిటి

'ధర్మో రక్షితి రక్షత్త' ఇది ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రంగా పరిఢవిల్లుతున్న తిరుమల తిరుపతి దేవస్థానం నినాదం. 'ధర్మ' పాలన సరే... అందులో ధర్మం ఉందా అనేది ప్రశ్నార్థకమే. టిటిడి నిత్యం సామాన్యుల కోసమే పరితపిస్తుందని చెబుతూనే 'పెద్దలకు' ఎర్రతివాచీ పరచడం నిత్యం జరుగుతున్న తంతే. భక్తులకు సేవలందిస్తున్న కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించలేకపోతున్నారు. సమస్యల పరిష్కారానికి కార్మికులు రోడ్డెక్కడమే అందుకు నిదర్శనం. తమ సేవలను గుర్తించండి మహా ప్రభో అంటున్న కార్మికుల బతుకులతో టిటిడి రాజకీయాలు చేస్తోంది.

దేశ నలుమూలల నుంచే కాకుండా ప్రపంచ దేశాల నుంచి నిత్యం వేలాది మంది భక్తులు శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వస్తుంటారు. వారికి ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా సేవలందించడంలో తొలుత పారిశుధ్య కార్మికుల సేవలు కీలకం. టిటిడికి జాతీయస్థాయిలో అవార్డులు రావడానికి వీరే కారణం. 'సులభ' కంపెనీ ద్వారా అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో సుమారు 3 వేల మంది కార్మికులు పారిశుధ్య పనులు చేస్తున్నారు. తిరుమలలో గెస్ట్‌హౌస్‌లు, చౌల్ట్రీలు, వైకుంఠం క్యూలైన్లు, షాపింగ్ కాంప్లెక్స్, కల్యాణకట్టలు, అన్నదాన కేంద్రాలు, కార్యాలయాలు, మండపాలు, బస్టాండు, పార్కింగ్ స్థలాలు, రెస్ట్‌రూమ్‌లు ఒకటేమిటి తిరుమల మొత్తం పరిశుభ్రంగా ఉందంటే వీరి సేవలే కీలకం. టిటిడిలో పని చేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను ఏకం చేస్తూ ప్రత్యేకంగా టిటిడియే కాంట్రాక్టు సంస్థను ఏర్పాటు చేసి, అందులో వారిని విలీనం చేసింది. కానీ సులభ్ కార్మికులను మాత్రం పక్కన పెట్టింది. దశాబ్దాల తరబడి కాంట్రాక్టు చేస్తున్న సులభ్ సంస్థ కార్మికుల పట్ల నిరంకుశంగా వ్యవహరిస్తోంది. కార్మికులను మానసికంగా, శారీరకంగా వేధిస్తోందని అనేక సార్లు కార్మికులే సాక్ష్యాలతో సహా బహిర్గతం చేశారు. కానీ టిటిడి వారిపై ఎలాంటి చర్యలూ తీసుకోకపోవడం గమనార్హం. ఆహర్నిశలు శ్రమిస్తున్న పారిశుధ్య కార్మికులకు నెలకు కనీసం 9వేల రూపాయలు కూడా ఇవ్వడం లేదు. గత 3 నెలలుగా 7 వేల రూపాయలకు కుదించేశారు. దీనిపై కార్మికులు ప్రశ్నించినా పట్టించుకోలేదు. విధిలేక కార్మికులు ఉన్నఫలంగా విధులను బహిష్కరించి వేలాది మంది తిరుపతిలోనే నిరసనకు దిగారు. తమకు కనీస వేతనాలు ఇవ్వాలని, తమను టిటిడి సొసైటీలో విలీనం చేయాలని డిమాండు చేశారు. దీనిపై పాలకమండలి, యాజమాన్యం రాజకీయాలు ప్రారంభించింది. పాలకమండలిలోని అధికార పార్టీ వ్యక్తులు కొంతమందిని విడగొట్టి తాము అండగా ఉంటామని చెప్పారు. మరికొంత మందిని జనసేనాలు అక్కున చేర్చుకున్నారు. మిగిలిన వారు కార్మిక సంఘాలు, వామపక్షాల వెన్నంటే నడిచారు. తమ సేవలను గుర్తించి, శ్రమకు తగ్గ ఫలితం ఇవ్వండి మహా ప్రభో అని కార్మికులు ఆవేదన వెళ్లగక్కితే.. దాన్ని పరిష్కరించాల్సింది పోయి విభజించి పాలించు అనే పద్ధతిలో వ్యవహరించడం టిటిడికే చెల్లింది. సొసైటీలో కలపమంటే ససేమిరా అంటూ నిరంకుశంగా వ్యవహరిస్తున్నారు. మరో పక్క 900 రోజులకుపైగా తమకు న్యాయం చేయండి అని టిటిడి అటవీకార్మికులు దీక్షలు చేస్తున్నా కనీసం పట్టించుకునే నాధుడే కరువయ్యారు. ధర్మాన్ని కాపాడండి ఆ ధర్మమే మిమ్మల్ని కాపాడుతుందని చెప్పే టిటిడి పెద్దలు. యాత్రికులకు నిత్యం సేవలందించే కార్మికుల పట్ల ఎందుకు ధర్మంగా ప్రవర్తించడం లేదన్నది మేధావివర్గం సూటిప్రశ్న.

భక్తుల మలమూత్రాలను శుభ్రం చేస్తున్న కార్మికురాలు

టెన్త్ టాపర్స్... ఈ'ఆణిముత్యాలు'

'రెడ్ చెర్రీస్' విజయకేతనం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతి నగర పరిధిలోని రెడ్ చెర్రీస్ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరచారని పాఠశాల డైరెక్టర్ సునీల్ కుమార్ రెడ్డి తెలిపారు. 591 మార్కులతో జి.లక్ష్మీ హారిక పాఠశాల టాపర్‌గా నిలిచారన్నారు. ద్వితీయ స్థానంలో డి.ప్రీతి 584, తృతీయ స్థానంలో ఎన్.భవిత 583 మార్కులను సాధించారన్నారు. 11 మంది విద్యార్థులు 580కి పైగా, 21 మంది విద్యార్థులు 510 పైగా మార్కులను సాధించి పాఠశాల ఖ్యాతిని పెంచారన్నారు.

'మాతృశ్రీ'లో మంచి మార్కులు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): పది పరీక్ష ఫలితాల్లో తిరుపతి నగర పరిధిలోని రైల్వే కాలనీలో ఉన్న మాతృశ్రీ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ మార్కులను సాధించి విజయదుందుభి మోగించారని పాఠశాల కరస్పాండెంట్ కె.సుధాకర్ నాయుడు తెలిపారు. పాఠశాల విద్యార్థిని నీరజ 591 మార్కులు సాధించి టాపర్ గా నిలిచారన్నారు. ఆరుగురు విద్యార్థులు 580 మార్కులు, ఐదుగురు విద్యార్థులు 570 మార్కులు, నలుగురు 552 మార్కులు, 20 మంది విద్యార్థులు 550 మార్కులు సాధించారన్నారు. ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను కరెస్పాండెంట్ సుధాకర్ నాయుడు ప్రత్యేకంగా అభినందించారు.

వాణీ విద్యా మందిర్ ప్రభంజనం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: పట్టణంలోని శ్రీవాణి విద్యా మందిర్ పాఠశాల విద్యార్థులు విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఎస్.గురుపూజిత 579 మార్కులు, కౌషిక్ 576, జాస్మిన్ 573 మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ టౌన్ టాపర్లుగా నిలిచారు. ఇక కోకిల 553, నవాజ్ 543, సల్మా 540, యామిని 520, మౌనిక 502 మార్కులతో పాఠశాలకు ఖ్యాతి తీసుకొచ్చారు. విద్యార్థులను కరస్పాండెంట్ ఎన్. విద్యాసాగర్ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

'సిల్వర్ ఓక్స్'లో వందశాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి-తిరుపతి సిటి: పదో తరగతి పరీక్షా ఫలితాల్లో సిల్వర్ ఓక్స్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలతో పాటు, వందశాతం ఉత్తీర్ణత సాధించారని ఆ స్కూల్ అధినేత కెఎస్.వాసు, హెచ్ఎం శిరీష, పిఆర్‌వో హరికృష్ణ తెలిపారు. స్థానిక భవానినగర్‌లోని ఆ స్కూల్ ప్రాంగణంలో శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ పదో తరగతి పరీక్షా ఫలితాల్లో తమ విద్యార్థులు జి.లలిత్ నరసింహ 582, బి.నిత్య యశస్వి 581, బి.వేణుమాదవ్ నాయుడు 580 మార్కులతో స్కూల్ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచారన్నారు. పదో తరగతి పరీక్షలకు తమ స్కూల్ నుంచి 58 మంది విద్యార్థులు హాజరైతే 42 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించారన్నారు. తమ విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించడం సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను వారు అభినందించారు.

టీటీడీ పాఠశాలల ప్రతిభ

ప్రజాశక్తి-తిరుపతి సిటి: పదో తరగతి ఫలితాల్లో టీటీడీ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. తిరుపతిలోని శ్రీ కోదండరామ స్వామి ఉన్నత పాఠశాలకు చెందిన పి.ముని ప్రశాంత్ 578 మార్కులు సాధించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు టీటీడీ జేఈవో శ్రీమతి సదా భార్గవి, విద్యాశాఖాధికారి డాక్టర్ ఎం.భాస్కర్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా, తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర ఉన్నత పాఠశాల విద్యార్థులు 91 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ పాఠశాలకు చెందిన డి.ఢిల్లీ కుమార్ 558, పి.యుగంధర్ నాయుడు 550, కె.రమ్య 549 మార్కులు సాధించారు. వీరితో పాటు 16 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచారు. శ్రీ కపిలేశ్వరస్వామి ఉన్నత పాఠశాల విద్యార్థులు 83 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ పాఠశాలకు చెందిన ఎం.లోహిత్ సాయి 524 మార్కులు సాధించారు. ముగ్గురు విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించారు.

'సెవెన్ హిల్స్'లో అత్యద్భుత ఫలితాలు

ప్రజాశక్తి-తిరుపతి సిటి: ఎస్ఎస్‌సి 2023 పరీక్షా ఫలితాల్లో సెవెన్ హిల్స్ హైస్కూల్ విద్యార్థులు అత్యద్భుత మార్కులు సాధించారని ఆ స్కూల్ కరస్పాండెంట్ ఎం.హరినాథశర్మ, హెచ్‌హెం ఎం.హేమలత తెలిపారు. స్థానిక మధురానగర్‌లోని ఆ స్కూల్ ప్రాంగణంలో శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ అత్యుత్తమ క్రమశిక్షణతో తమ విద్యార్థులు అద్భుతాలను సాధించారన్నారు. పి.నిఖిల్‌కుమార్ నాయుడు 592, పి.రెడ్డి తరుణ్ 583, వి.హర్షిని ప్రియ 577 మార్కులతో స్కూల్ టాపర్లగా నిలిచారన్నారు.

'గౌతమ్' ప్రభంజనం

ప్రజాశక్తి-తిరుపతి సిటి: పదో తరగతి పరీక్షా ఫలితాల్లో గౌతమ్ విద్యాసంస్థల విద్యార్థులు ఉత్తమ ఫలితాలతో ప్రభంజనం సృష్టించారని ఆ విద్యాసంస్థల అధినేత డాక్టరు యాళ్ల శ్రీనివాస్ తెలిపారు. స్థానిక న్యూబాలాజీకాలనీ, ఎయిర్‌బైపాస్‌రోడ్డు వద్దనున్న గౌతమ్ విద్యాసంస్థల ప్రాంగణంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తమ సంస్థలో 105 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 100 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. తమ విద్యార్థి 590 మార్కులతో రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించారన్నారు. ఉత్తమ ఫలితాల్లో తమ విద్యార్థి 590 మార్కులను, 580కి పైగా 8మంది, 570కి పైగా 20 మంది, 560కి పైగా 26 మంది, 550కి పైగా 32 మంది, 500పైగా 60 మంది విద్యార్థులు ఉత్తమ ఫలితాలతో ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. విజయం సాధించిన విద్యార్థులను డైరెక్టర్ వై.శ్రీనివాస్ అభినందించారు.

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం):

మంగళం ట్రెండ్స్ పాఠశాల టాపర్‌గా ఎం.రమ్య

పదవ తరగతి ఫలితాల్లో మంగళం పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (మంగళం ట్రెండ్స్)లో 61 శాతం ఉత్తీర్ణత సాధించామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేశవులు నాయుడు తెలిపారు. ఈ ఫలితాల్లో బాలికలు సత్తా చాటారని, 550 మార్కులతో ఎం.రమ్య పాఠశాల టాపర్ గా నిలిచిందన్నారు.

'బిసిఎం'లో వందశాతం ఉత్తీర్ణత

మంగళం పరిధిలో గల బాలచంద్ర మెమోరియల్ హైస్కూల్(బిసిఎం) విద్యార్థిని పి.యోషిత 580 మార్కులు సాధించి మంగళం ప్రాంతంలో టాపర్‌గా పాఠశాల ఖ్యాతిని పెంచారని కరస్పాండెంట్ ప్రియ, వ్యవస్థాపకులు కష్ణమూర్తి నాయుడు, ప్రిన్సిపాల్ సుకన్య తెలిపారు. ఈ ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణతను సాధించామన్నారు.

శ్రీనివాస హైస్కూల్ విద్యార్థుల ప్రభంజనం....

మంగళం పరిధిలోని శ్రీనివాస హైస్కూల్ విద్యార్థులు 10 ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరచారని పాఠశాల కరస్పాండెంట్ సుబ్రమణ్యం రాజు తెలిపారు. 573 మార్కులతో ఎం. ఉమామహేశ్వర్ పాఠశాల టాపర్ గా నిలిచి విజయకేతనం ఎగుర వేశారన్నారు. 11 మంది విద్యార్థులు 500 మార్కులు పైబడి సాధించారన్నారు.

స్ప్రింగ్ డేల్ విద్యార్థుల ప్రతిభ....

పదవ తరగతి ఫలితాలలో స్ప్రింగ్‌డేల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరచారని, విద్యార్థిని ఎం.హర్షిని 576 మార్కులతో ప్రథమస్థానంలో నిలిచి పాఠశాల ఖ్యాతిని ఇనుమడింప చేశారని పాఠశాల అధినేత కెఎస్ వాసు తెలిపారు. 74 మంది పరీక్షకు హాజరు కాగా 71 మంది ఉత్తీర్ణత సాధించారని, ఇందులో 17 మంది 550 పైన మార్కులు సాధించగా 47 మంది 500 పైన మార్కులు సాధించారన్నారు. ప్రిన్సిపల్ కేఆర్ అనురాధ గోపాల్, హెచ్ఎం ప్రమీల కష్ణన్, ఏవో కే చంద్రశేఖర్, పీఆర్వో సాంబశివారెడ్డి పాల్గొన్నారు.

సిఎస్ తేజ స్కూల్ విద్యార్థుల ఉత్తమ ప్రతిభ.....

మంగళం పరిధిలోని బిటిఆర్ కాలనీలో ఉన్న సీఎస్ తేజ ఒలంపియాడ్ అండ్ ఐఐటి క్యాంపస్ విద్యార్థిని కె.బిందులత 550 మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభను కనబరచారని పాఠశాల కరస్పాండెంట్ రవి తెలిపారు. 547 మార్కులతో ఎస్. లాస్యచందన 2వ స్థానంలో నిలిచారన్నారు. పాఠశాల 100 శాతం ఉత్తీర్ణతను సాధించిందన్నారు.

రవితేజ పాఠశాల విద్యార్థుల ఘనత....

మంగళం పరిధిలోని రవితేజ పాఠశాల విద్యార్థులు శనివారం రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ విడుదల చేసిన ఫలితాల్లో తమ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి 550 మార్కులు సాధించి పాఠశాల టాపర్ గా నిల్చారని కరస్పాండెంట్ రవి తెలిపారు.

ప్రభాత్ ప్రభంజనం

ప్రజాశక్తి-తిరుపతి సిటి: పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ప్రభాత్ విద్యార్థులు ఉత్తమ మార్కులతో ప్రభంజనం సృష్టించారని ఆ పాఠశాల హెచ్ఎం డాక్టరు వి.జ్యోతి తెలిపారు. స్థానిక భవానినగర్‌లోని ఆ స్కూల్ ప్రాంగణంలో శనివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ప్రతి సబ్జెక్టులోనూ తమ విద్యార్థులకు వందకు వంద మార్కులు సాధించడం సంతోషకరమన్నారు. తమ విద్యార్థులు జి.తరుణ్ 577, పి.సాయిశ్రావణి 573, డి.పూర్ణేష్ 572, కె.చరణ్‌తేజ 567, టి.త్రిశాంత్ 563 మార్కులతో స్కూల్ టాపర్లగా నిలిచారన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఆమె అభినందించారు.

'నలంద' విద్యార్థుల ఉత్తమ ఫలితాలు

ప్రజాశక్తి-తిరుపతి సిటి: పదో తరగతి పరీక్షా ఫలితాల్లో నలంద హైస్కూల్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని ఆ స్కూల్ డైరెక్టర్స్ ఓబుల వెంకటరమణ రెడ్డి, ఓబుల ఆనందరెడ్డి తెలిపారు. స్థానిక కొత్తపల్లిలోని స్కూల్ ప్రాంగణంలో శనివారం విలేకరులతో మాట్లాడుతూ పదో తరగతి ఫలితాల్లో తమ విద్యార్థులు సి.లతశ్రీ 574, కె.యశోదవర్ధన్ 572, ఈ.హరిక 570, ఎం.చాందిని 557 మార్కులతో స్కూల్ టాపర్లుగా నిలిచారన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను వారు అభినందించారు.

శ్రీ చైతన్య విజయకేతనం

ప్రజాశక్తి-క్యాంపస్: పదవ తరగతి పరీక్ష ఫలితాలలో శ్రీ చైతన్య నుండి ముగ్గురు విద్యార్థులు (597) మార్కులు సాధించి విజయకేతనం ఎగురవేశారని శ్రీ చైతన్య పాఠశాల డైరెక్టర్ సీమ తెలిపారు. తిరుపతి జోన్ నుండి టాప్ మార్కు (593), (590), ఆపై మార్కులు సాధించిన విద్యార్థులు (54) మంది, (580) ఆపైన మార్కులు సాధించిన విద్యార్థులు (215) మంది, సబ్జెక్టుల వారీగా నూటికి నూరు మార్కులు సాధించిన విద్యార్థులు మొత్తం(435) మంది ఉన్నారు. 3 బ్రాంచ్ లు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాయని ఆ జోన్ ఏ జీ ఎంస్ జి.సురేష్, ఏ. శ్రీనివాసులు తెలిపారు. ఇంతటి విజయానికి కారణమైన విద్యార్థులకు, తల్లి దండ్రులకు, అధ్యాపక బందానికి శ్రీ చైతన్య సంస్థల చైర్మన్ డాక్టర్ బి.ఎస్. రావు అభినందనలు తెలియజేశారు.

సాయి సుధా స్కూల్ ప్రతిభ

ప్రజాశక్తి-క్యాంపస్: స్థానిక తుమ్మలగుంట నలంద నగర్ లోని శ్రీ సాయి సుధా ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో మొదటి సంవత్సరంలోనే పదవ తరగతి విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించినట్లు కాలేజీ ప్రిన్సిపల్ నాగేశ్వరరావు వెల్లడించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అధ్యాపకులు నిరంతర అధ్యయనం కషి ప్రణాళికతో విద్యార్థులకు క్రమశిక్షణతో విద్య నేర్పించడం వల్ల సాధ్యమైందన్నారు. విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లో అద్భుతమైన విజయం సాధించడం ద్వారా స్కూలు కరస్పాండెంట్ డాక్టర్ సుధారాణి విద్యార్థులను అభినందించారు. 500 పైగా మార్కులు సాధించిన విద్యార్థులు భానుశ్రీ-551, కుశాల్ కార్తీక్ 533 లను స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ సుధారాణి అభినందించారు.

క్రిష్ణారెడ్డి శ్రీ చైతన్య ప్రభంజనం

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: స్థానిక ఎయిర్ బై పాస్ రోడ్డు, హధిరాంజీకాలని, బైరాగిపట్టెడలోని క్రిష్ణారెడ్డి శ్రీచైతన్య విద్యార్థులు పదవ తరగతి ఫలితాలలో తమ సత్తా చాటారు.టి.సి. స్నేహిత్ (590 మార్కులు), యమ్. కుసుమాంజలి (588 మార్కులు), చేతన్ (587 మార్కులు), కె.జాహ్నవి (586 మార్కులు), జి. లాస్య (586 మార్కులు), పి. మహ్మద్ సుహేల్ (585 మార్కులు), జి. జ్ఞానకుమార్ (583 మార్కులు), యస్. సుఫియాన్ (583 మార్కులు), సి. రెడ్డియజ్ఞవి (583 మార్కులు), ఆయన్

మహ్మద్ (582 మార్కులు), కె.రంజిత్ (582 మార్కులు) ఎ. విశాల్ (550మార్కులు), రూపశ్రీ 580 మార్కులతో విజయకేతనం ఎగురవేశారు.ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను పాఠశాల చైర్మన్ బివి కష్ణారెడ్డి అభినందించారు. సిఇఓ బి.అలేఖ్యరెడ్డి ఉపాధ్యాయ బందాన్ని ప్రశంసించారు.

శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ

గూడూరు టౌన్: పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి విజయకేతనం ఎగురవేశారు. తమ విద్యార్థి చంద్ర వధన్ 593 మార్కులు సాధించి గూడూరు టౌన్ ఫస్ట్ గా నిలిచారని పాఠశాల ఎజిఎం శ్రీకాంత్, ప్రధానోపాధ్యాయులు కోట శ్రీనివాసులు తెలిపారు. పాఠశాల నుంచి మొత్తం 56 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్‌లు శ్రీహరి బాబు, హరి

బ్రహ్మ యాదవ్, ప్రైమరీ ఇన్‌ఛార్జులు అప్సర్, కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.

విఎస్ఆర్ విద్యార్థుల విజయకేతనం

ప్రజాశక్తి-గూడూరు టౌన్: స్థానిక రెండవ పట్టణ పరిధిలోని విఎస్ఆర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ బాలకష్ణ రాజు మాట్లాడుతూ తమ పాఠశాలలో 51 మందికి 51 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు తెలిపారు. 26 మందికి 500 పైగా మార్కులు వచ్చాయన్నారు. ఏడు మంది విద్యార్థులకు 570 పైన వచ్చాయన్నారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అన్నపూర్ణ, ప్రధానోపాధ్యాయులు శాంత కుమార్ పాల్గొన్నారు.

శ్రీ వివేకానందలో నూరు శాతం ఉత్తీర్ణత

గూడూరు టౌన్: స్థానిక రెండో పట్టణంలోని శ్రీ వివేకానంద ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించారు. మన్విత 574 మార్కులు సాధించి పాఠశాల టాపర్‌గా నిలిచారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చంద్రమోహన్, డైరెక్టర్ వంశీకష్ణ వారిని అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎక్కువమంది విద్యార్థులు గణితంలో వందకు వంద మార్కులు సాధించారన్నారు.

లిటిల్ ఏంజెల్స్ విద్యార్థుల ప్రతిభ

గూడూరు టౌన్: పదో తరగతి పరీక్షా ఫలితాల్లో లిటిల్ ఏంజెల్స్ పబ్లిక్ స్కూల్ మరోసారి సత్తా చాటింది. నూరు శాతం ఫలితాలు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ముగ్గురిలో ఒకరికి 500 లకు పైగా మార్కులు సాధించారన్నారు. శశికాంత్ అనే విద్యార్థి 563 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎల్ఏపీ పాఠశాలలో స్కూల్ టాపర్‌గా నిలిచిన శశికాంత్‌ను వారు పుష్ప గుచ్ఛాలతో అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

మండల ప్రథమ స్థానంలో కిలారి స్వప్న

పెళ్లకూరు : తాల్వాయిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు కిలారి స్వప్న 578 మార్కులతో మండలంలో ప్రథమ స్థానం, జిల్లాలో 9వ ర్యాంకు సాధించి తన ప్రతిభను చాటారు.గంగావతిన శ్రీహర్షిత (576), శ్రీధర్ (573) మార్కులతో ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచారు. వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చలంబాబు అభినందించారు.

'సెయింట్‌మార్టిన్స్' సూపర్

ప్రజాశక్తి-తిరుపతి సిటి: పదో తరగతి పరీక్షా ఫలితాల్లో సెయింట్ మార్టిన్స్ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలతో ప్రతిభ చాటారని ఆ స్కూల్ కరస్పాండెంట్ కె.మురళీమోహన్ తెలిపారు. స్థానిక పద్మావతి కల్యాణమండపాల వెనుక నారాయణపురంలోని ఆ స్కూల్ ప్రాంగణంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పదో తరగతిలో తమ విద్యార్థులు బి.యోషిత 576, ఎం.విజయ 547, కె.వాణి 544, ఎస్.అబ్దుల్ రెహమాన్ 540 మార్కులుతో స్కూల్ టాపర్లగా నిలిచారన్నారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను ఆయన అభినందించారు.

ఆదిశంకర 100శాతం కైవసం

ప్రజాశక్తి-గూడూరు టౌన్: స్థానిక రెండో పట్టణంలోని గోగినేనిపురం సమీపంలో ఏర్పాటైన ఆది శంకర పాఠశాలలో పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 100 శాతం ఫలితాలను సాధించినట్లు ప్రిన్సిపల్ రూపవతి తెలిపారు. ప్రియాంక 585 మార్కులు రావడంతో పట్టణంలో మూడో స్థానంలో నిలిచిందన్నారు. అనంతరం విద్యార్థులను శాలువాలతో ఘనంగా సన్మానించి స్వీట్లను పంచిపెట్టారు.

కోటలో 72 శాతం ఉత్తీర్ణత

కోట: మండలంలోని మొత్తం 16 పాఠశాలల్లో ఉత్తీర్ణత 72 శాతం సాధించినట్లు స్థానిక మండల విద్యాశాఖ అధికారి ఎమ్.వెంకట సునీల్ కుమార్ అన్నారు. కోట మండలంలోని శ్రీ ప్రగతి విద్యా సంస్థల్లో చదువుతున్న జి.సాయి సాత్విక్ 592 మార్కులతో మండల స్థాయిలో ప్రథమ స్థాయిలో నిలిచారని తెలిపారు.

'రవీంద్రభారతి' హవా

ప్రజాశక్తి-తిరుపతిటౌన్: పదవతరగతి పరీక్షా ఫలితాల్లో కొర్లగుంట మారుతీనగర్‌లో ఉన్న రవీంద్రభారతి హైస్కూల్ విద్యార్థులు విజయదుందుబి మోగించారు. ఎం గ్రీష్మా రెడ్డి 600మార్కులకు గాను 571మార్కులతో టాపర్‌గా నిలిచింది. మానస 535, రాజేష్ 525, గిరి 500మార్కులు వచ్చాయని హైస్కూల్ కరస్పాండెంట్ రవీంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. మార్కులు సాధించిన విద్యార్థినీ విధ్యార్థులకు కరస్పాం డెంట్, ఉపాధ్యాయులువారిని శాలువతో సత్కారించారు.

ఎంజిఎం హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-తిరుపతిటౌన్: పదవతరగతి పరీక్షఫలితాల్లో ఎంజిఎం హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటారు. స్థానిక బైరాగి పట్టెడలోనున్న మహాత్మా గాంధీ పుర పాలక ఉన్నత పాఠశాలలో 500 కంటే ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు ఎ. మురుగన్ అభినందించారు. వి.నవ విగ్నేష్‌కు 543 మార్కులు సాధించి పాఠశాలలోమొదటి స్థానంలో నిలిచాడు. వరుసగా 513, 513, 505, 504, 502 మార్కులతో బి.రెడ్డి హేమంత్ నాయక్, బి. లావణ్య, ఎం.షారూన్, టి.పూర్ణిమ, డి.మోనిషా లను అభినందించారు.

'మోడల్ స్కూల్' విద్యార్థుల సత్తా

యర్రావారిపాలెం: మండలంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులు సత్తా చాటినట్లు ప్రిన్సిపల్ బీటీ శ్రీదేవి తెలిపారు. డి.పోషిత (570), ఆర్ పూజిత (547), మాదులికా (536) మార్కులు సాధించి మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. 500 మార్కులు పది మందికి వచ్చినట్లు తెలిపారు.

తిరుచానూరు పరిధిలో...

తిరుచానూరు జడ్పీ హైస్కూల్‌లో 45 శాతం మంది ఉత్తీర్ణత సాధించగా ఎస్ సుదర్శన్ (560) మార్కులు సాధించారు. సాయిజ్యోతి హైస్కూల్లో 90 శాతం మంది ఉత్తీర్ణత సాధించగా గుంటకొవుల నవ్యా 569 మార్కులు సాధించారు. అలాగే కొయంబత్తూర్ యశ్వంత్ 569 మార్కులు సాధించారు. శ్రీ ఎన్ఆర్ఐ ఇంగ్లీష్ మీడియం స్కూల్ 100 శాతం ఉత్తీర్ణత సాధించగా వుటుకూరు దివ్యష్ 573 మార్కులతో ఉత్తిర్ణత సాధించారు.

'శశి' జయభేరి

ప్రజాశక్తి-తిరుపతి సిటి: ఎస్ఎస్‌సి ఫలితాలలో తిరుపతి 'శశి' విద్యా సంస్థల విద్యార్థులు ఉత్తమ ఫలితాలతో జయభేరి మోగించారని ఆ విద్యాసంస్థల చైర్మన్ బూరుగుపల్లి రవికుమార్, వైస్‌చైర్మన్ లక్ష్మీ సుప్రియ, డైరెక్టర్స్ బూరుగుపల్లి కిరణ్ కుమార్, స్వాతి తెలిపారు. తిరుపతి రూరల్ తనపల్లి సమీపంలోని ఆ విద్యాసంస్థల ప్రాంగణంలో శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ తమ విద్యార్థులు 100శాతం ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణత సాధించారన్నారు. వి.శ్రీ.మైథిలి 591, సీ.దేవిప్రియ 580, ఆర్.షణ్ముఖసాయిరెడ్డి 580, కె.రినీతరెడ్డి 578, బి.కనిష్క 577, ఆర్.చంద్ర 575, ఆర్.హర్షిత 572, మార్కు లతో స్కూల్ విద్యాసంస్థల టాపర్లగా నిలిచారన్నారు. 76 శాతం విద్యార్థులు 500 మార్కులకు పైగా సాధించారన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను వారు అభినందించారు. వారికి సహకరించిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. సీఈవో ఎన్‌విజి ప్రసాద్, డీన్ డాక్టరు ఎన్. హరినాథ్‌రెడ్డి ప్రిన్సిపాల్స్ ఉషామహేశ్వరి, బేబీ మల్లిక పాల్గొన్నారు.

'అకడమిక్ హైట్స్' అదుర్స్



ప్రజాశక్తి-తిరుపతి సిటి: పదో తరగతి పరీక్షా ఫలితాల్లో అకడమిక్ హైట్స్ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ఉత్తమ ఫలితాలతో విజయభేరి మోగించారని ఆ స్కూల్ డైరెక్టర్ ఎం.హిమసాగర్, ప్రిన్సిపాల్ కె.మురళీకృష్ణ తెలిపారు. స్థానిక ఎంఆర్ పల్లి సర్కిల్ వద్దనున్న ఆ స్కూల్ ప్రాంగణంలో శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ పదో తరగతి పరీక్షా ఫలితాల్లో తమ విద్యార్థులు వి.సాయిసుతేజ్ 584, జి.యశ్వంత్ గురు, ఆర్.సాయిదీప్ 571 మార్కులతో స్కూల్ టాపర్లగా నిలిచారన్నారు. వీరితో పాటు తమ స్కూల్‌కు చెందిన 27 మంది విద్యార్థులు 500కుపైగా మార్కులు సాధించారన్నారు. ప్రస్తుతం విద్యారంగంలో వస్తున్న మార్పులను స్వీకరిస్తూ తదనుగుణంగా బోధనా పద్ధతిలో మార్పులు చేసుకుంటూ విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేయడం వల్ల ఇలాంటి ఫలితాలు సాధ్యమయ్యాయన్నారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను వారు అభినందించారు.

పది ఫలితాల్లో ఎంజీఎం సత్తా



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: విడుదలైన పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ఎంజీఎం విద్యార్థులు సత్తా చాటారు. 11 మంది విద్యార్థులు 550 పైన మార్కులు సాధించి మునిరత్నం పాఠశాలకు పేరు తీసుకొచ్చారు. మరో 28 మంది 500 పైగా మార్కులు సాధించి సత్తా చాటారు. యశ్విత 584 మార్కులు, పీ.రోహిత్ 578, పి. అర్చిత 576, బి.సిద్ధార్థ 572, ఓ.ధనుష్ 570, ప్రశాంత్ 569, జీ.తనుశ్రీ 569, పి.గౌతస్మి, ఎస్.బిందు వైష్ణవి 561, వీ. సాయి శశాంక్ 553, కే.జీవన్ 552 మార్కులు సాధించినట్లు ఎంజీఎం సంస్థల గ్రూప్ డైరెక్టర్ గుద్లూరు మయూర్, ప్రధానోపాధ్యాయుడు మునిరత్నం తెలిపారు.

కారిపాకం స్కూల్ విద్యార్థుల ప్రభంజనం

వరదయ్యపాలెం: మండలంలో కారిపాకం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సష్టించారు. వీరిలో భరత్ కుమార్ 583 మార్కులతో జిల్లాలో ఐదవ స్థానంలో, మండలంలో మొదటి స్థానంలో నిలిచాడు. ప్రధానోపాధ్యాయులు మారయ్య శుభాకాంక్షలు తెలిపారు. సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు ప్రభంజనం సష్టించారు. సుమారు 22 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా వంద శాతం ఉత్తీర్ణత సాధించి మండ లంలోని మొదటి స్థానంలో నిలిచారు. రమ్య అనే విద్యారి 582 మార్కులు సాధించి మండలంలో రెండో స్థానంలో నిలిచింది. ఫాదర్ జాన్ పీటర్ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే నైస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు సాయి ప్రసాద్ 570 మార్కులతో మొదటి స్థానంలో నిలిచారు. ముని పూర్ణిమ 568, గీతిక 562 మార్కులతో మొదటి మూడు స్థానాలు సాధించారు. కరస్పాండెంట్ మోహన్ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

ఓజిలిలో 62 శాతం ఉత్తీర్ణత

షేక్.అబ్దుల్ సలాం

ఓజిలి: పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ఓజిలి మండల వ్యాప్తంగా 62 శాతం మంది ఉత్తీర్ణత సాధించారని మండల విద్యాశాఖ అధికారిణి శైలజ తెలియజేశారు. మండలంలోని ఓజిలి, కురుగొండ, ఆత్తివరం, చిల్లమానుచేను, ఏపీఆర్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో మొత్తం 253 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయగా ఇందులో 158 మంది మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. కురుగొండ హరి ప్రైవేట్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న షేక్ అబ్దుల్ సలాం 579 మార్కులతో మండల టాపర్‌గా నిలిచాడు. ఏపీఆర్ఎస్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థి గురు కార్తీక్ 564 మార్కులతో రెండో స్థానంలో నిలిచాడు. మూడవ స్థానంలో ఉల్లిపాయల భరత్, ఏ వైష్ణవి 563 మార్కులు సాధించారు.

మండల టాపర్‌గా వెన్నెల

వెన్నెల

పాకాల: మండల టాపర్‌గా పాకాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన వెన్నెల 568 మార్కులు సాధించిందని ఎంఈఓ బాబ్జి శనివారం అన్నారు. ప్రైవేటు స్కూల్లో బ్లోసం విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించగా, బ్లోసం విద్యార్థి కార్తీక్ 561 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఇన్‌ఫ్రంట్ జీసస్ స్కూల్ విద్యార్థులు 100కు 65శాతం సాధించగా, విజయ స్కూల్ 100కు 66శాతం మార్కులు సాధించారని అన్నారు. 2022-23 విద్యా సంవత్సరంలో పాకాల మండలంలోని 6 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల నుంచి 380 మంది 10 వ తరగతి పరీక్షలకు హాజరు కాగా 261 మంది ఉతీర్ణులై 68.6 శాతంగా ఉందని అన్నారు.